# చివరి రోజు హోరెత్తిన ప్రచారం



ఖమ్మంలో కాంగ్రెస్, వామపక్షాల భారీ ర్యాలీ

2 లో

ప్రజాపక్షం
PRAJAPAKSHAM
స్తంభాద్రి భద్రాద్రి
ఆదివారం | 12 | మే | 2024
పేజీలు 8

# పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు




- -ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు
- -16,31,039 మంది ఓటర్లు
- -1,896 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు
- -మీడియా సమావేశంలో రిటర్నింగ్ అధికారి విపి గౌతమ్

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** లోక్‌సభ సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని ఈనెల 13న జరిగే పోలింగ్ కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఖమ్మం పార్లమెంటు నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు. శనివారం నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి రిటర్నింగ్ అధికారి విపి గౌతమ్ ఎన్నికల ఏర్పాట్లపై ,సైలెన్స్ పీరియడ్ పై మీడియా, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ పోలింగ్ సమయం ఒక గంట పొడిగించిందని ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం ఆరు గంటల వరకు ఓటు వేయవచ్చునని ఆయన తెలిపారు. ఖమ్మం పార్లమెంటు పరిధిలో మొత్తం ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి 1896 పోలింగ్

మిగతా 2లో..

## రాష్ట్రంలో బిజెపి, బిఆర్‌ఎస్‌లను

# జీరోకు పరిమితం చేస్తాం



**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి:** రాష్ట్రంలో బిజెపి, బిఆర్‌ఎస్ పార్టీలను సున్నా స్థానాలకు పరిమితం చేస్తామని ఈ పార్టీలను ప్రజలు విశ్వసించే పరిస్థితిలో లేరని కొత్తగూడెం శాసనసభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబ శివరావు పునరుద్ఘాటించారు. ఎన్నికల ప్రచార ముగింపు సందర్భంగా కొత్తగూడెం తాటిపల్లి రెసిడెన్సీ సమావేశ మందిరంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

మిగతా 2లో..

చీకటి మిత్రులైన బిజెపి, బిఆర్‌ఎస్

- -వైఫల్యాలు కప్పిపుచ్చుకునేందుకే రామజపం
- -కాంగ్రెస్ అధికారంలోకి రావడం దేశానికి అవసరం
- -రఘురాంరెడ్డి గెలుపు తథ్యం
- -రాష్ట్రంలో బిఆర్‌ఎస్‌కి ఇవి చివరిగడియలు
- -కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని

# ఎన్నికల తర్వాత 'కారు' పాత ఇనుప కొట్టుకే..



- -కాంగ్రెస్‌పై గోబెల్స్ ప్రచారం..
- - బిజెపి, బిఆర్‌ఎస్ వేరు కాదు
- -ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్‌ను గెలిపించండి
- -డిపాజిట్లు రాని పార్టీ అభ్యర్థికి మంత్రి పదవా...?
- -మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి

**ప్రజాపక్షం/ఖమ్మం :** ఎన్నికల తర్వాత బిఆర్‌ఎస్ పార్టీ మిగలదని కారు ఇక పాత ఇనుప కొట్టుకేనని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. బిఆర్ ఎస్‌కు ఖమ్మం సహా ఎక్కడ డిపాజిట్లు రావని డిపాజిట్లు రాని పార్టీ కేంద్రంలో మంత్రి అవుతారంటూ ప్రచారం చేయడం ద్వారా ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన తెలిపారు. శనివారం ఖమ్మం కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ పదేళ్ల పాటు రాష్ట్రాన్ని బిఆర్‌ఎస్ పార్టీ కేసిఆర్ కుటుంబం దోచుకుందన్నారు. సాగునీటి ప్రాజెక్టుల పై కోట్లాది రూపాయలు దోచకున్న కేసిఆర్ మిషన్ భగీరథకు రూ. 39వేల కోట్లు ఖర్చు చేశారని ఇందులో కూడా దోపిడీ

మిగతా 2లో..

# ప్రజల గొంతుకనై పనిచేస్తా



- -రాజకీయాలకు అతీతంగా ఆదరించండి
- -కాంగ్రెస్‌కు ఓటు వేస్తే నిష్ఫలమే..
- -మీడియా సమావేశంలో బిఆర్‌ఎస్ అభ్యర్థి నామ

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ఖమ్మంజిల్లా అభివృద్ధి కోసం ప్రజల గొంతుకనై పని చేస్తానని ఖమ్మం పార్లమెంటు బిఆర్‌ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా జిల్లా ప్రజలు స్థానికుడినైన తనను గెలిపించి పార్లమెంటుకు పంపించాలని ఆయన కోరారు. శనివారం స్థానిక బిఆర్‌ఎస్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేవిధంగా పని చేస్తానని, రైతుబిడ్డగా అందరి సమస్యలు తెలిసిన వాడిగా తనను పార్లమెంటు సభ్యునిగా ఎన్నుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచార సందర్భంగా ఎక్కడ చూసినా సానుకూల స్పందన కనపడిందని కార్యకర్తలు తన గెలుపు కోసం కష్టపడుతున్నారని పార్టీలకు అతీతంగా తనకు మద్దతు లభిస్తుందని వారందరి రుణం తీర్చుకోవడానికి చివరి వరకు కష్టపడతానన్నారు. జిల్లా ప్రజల వాణిని పార్లమెంటులో బలంగా

మిగతా 2లో..

# పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

**(మొదటిపేజీ తరువాయి)**

కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లకు కలిపి మొత్తం 16,31,039 మంది ఓటర్లు ఉన్నారని అందులో 7,87,160 మంది పురుషులు, 8,43,749 మంది మహిళలు, 130 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారన్నారు. 30,389 మంది దివ్యాంగులు, 10,318 మంది సీనియర్ సిటిజన్స్ ఉన్నారని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో పారదర్శకమైన ఎన్నికల నిర్వహణకు ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో 27 ఎఫ్ఎస్టి, 21 ఎస్ఎస్టి, 31 ఎంసిసి బృందాలు, 203 మంది సెక్టార్ అధికారులు, ఆరు రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు వీటికి అదనంగా ఐదు ఎఫ్ఎస్టి టీములు శుక్రవారం నుండి నిఘాకు ఉంచినట్లు ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే సీనియర్ సిటిజన్స్, దివ్యాంగులకు పోలింగ్ కేంద్రాలలో వసతులు కల్పించడం జరిగిందని, వారికి ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటుతో ఓటింగ్ కొరకు పోలింగ్ కేంద్రానికి రావడానికి రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇట్టి రవాణా సౌకర్యానికి సాక్ష్యం యాప్ ద్వారా దరఖాస్తు చేయాలని, ఇప్పటికి 15వేల మంది దరఖాస్తు చేసినట్లు ఆయన తెలిపారు. పోలింగ్ రోజున సెక్టార్ అధికారులతో పాటు పోలీస్ ఎస్కార్ట్‌తో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. అలాగే సెక్టార్ ఆఫీసర్ల వద్ద రెండు చొప్పున రిజర్వు ఇవిఎం యంత్రాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఎక్కడైనా సమస్య వస్తే రిజర్వు ఇవిఎం యంత్రాలను వాడడం జరుగుతుందని తెలిపారు. ఖమ్మం, పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ గ్రామంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో, మధిర అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి మధిరలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో, వైరా అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో, సత్తుపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి సత్తుపల్లిలోని జ్యోతి నిలయం హైస్కూల్ లో, కొత్తగూడెం అసెంబ్లీ సెగ్మెంట్ కు సంబంధించి రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, అశ్వారావుపేట అసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించి అశ్వారావుపేటలోని వ్యవసాయ కళాశాలలో ఇవిఎం స్ట్రాంగ్ రూములు ఏర్పాటు చేయడం జరిగిందని మొత్తం పార్లమెంటు నియోజక వర్గానికి సంబంధించి ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో లెక్కింపు సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇవిఎం యంత్రాలకు సంబంధించి కమిషనింగ్ చేసి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పోలింగ్ విధుల పట్ల ప్రిసైడింగ్ ఆఫీసర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని 7ఎ ద్వారా పోలింగ్ కేంద్రం బయట అభ్యర్థుల లిస్టు 12 రకాల గుర్తింపుకార్డుల వివరాలు, పోలింగ్ కేంద్రంలో చేయదగినవి, చేయకూడని వివరాలను ప్రదర్శిస్తారని తెలిపారు. ఓటర్లకు ఓటరు ఇన్ఫర్మేషన్ ల పంపిణీ పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. ఇట్టి స్లిప్‌లలో వారి పోలింగ్ కేంద్రం పేరు, సంఖ్య, వారి ఓటరు వరుస సంఖ్య, ఓటరు గైడ్ ఉంటాయని అవి ఓటరుకు సహాయ కారిగా ఉంటాయని, జిల్లాలో ఇప్పటి వరకు 98 శాతం స్లిప్పులు ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారని పంపిణీ కాక మిగిలిన వాటిని ఎ ఎస్‌డి జాబితా తయారు చేసి సంబంధిత పోలింగ్ కేంద్రాలకు అందజేయడం జరిగిందన్నారు. పోస్టల్ బ్యాలెట్ లో భాగంగా హోం ఓటింగ్ సంబంధించి 2,728 మంది ఓటు వేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు రూ. 86,26000 విలువైన బహుమతులు, రూ.3.47 కోట్ల నగదు, రూ.1.06 కోట్ల విలువైన లిక్కర్, రూ.24.39 లక్షల విలువైన గంజాయిని సీజ్ చేయడం జరిగిందన్నారు. సి విజిల్, 1950 ద్వారా వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరిస్తున్నామన్నారు. పోలింగ్‌కు 48 గంటల ముందు సైలెన్స్ పీరియడ్‌గా పరిగణించి ప్రచార కార్యక్రమాలపై లౌడ్ స్పీకర్లపై నిషేధం ఉంటుందని, 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. అభ్యర్థికి ఒక వాహనం అనుమతితో పాటు నలుగురు వ్యక్తులకు అనుమతి ఉంటుందన్నారు. ఓపినియన్ పోల్, ఎగ్జిట్ పోల్ నిషేధించినట్లు తెలిపారు. పోలింగ్ రోజు డ్రై డేగా ప్రకటించడం జరిగిందని 11వ తేదీ సాయంత్రం ఆరు గంటల నుంచి 13వ తేదీ పోలింగ్ పూర్తయ్యే వరకు వైన్ షాపులు, బార్లు బంద్ చేయడం జరుగుతుందన్నారు.12వ తేదీన పోలింగ్ పార్టీలు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి అన్ని రకాల మేటిరియల్ తీసుకుని పోలింగ్ కేంద్రాలకు వెళ్లేవిధంగా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ రోజున సాయంత్రం ఆరు గంటల లోపు పోలింగ్ కేంద్రంలోకి వచ్చిన వారికి చివరి నుండి స్లిప్పులు ఇచ్చి పోలింగ్ పూర్తి చేయడం జరుగుతుందన్నారు.

పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ స్వేచ్ఛా న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. శనివారం సాయంత్రం ఆరు గంటల నుంచి సోమవారం పోలింగ్ ముగిసే వరకు వైన్స్, బార్లు మూసేందుకు ఉత్తర్వులు ఇచ్చామన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో నిఘా పెట్టామన్నారు. జిల్లాలో 1459 పోలింగ్ కేంద్రాలకు గాను 209 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు ఈ కేంద్రాలలో సెంట్రల్ ఆర్మ్ రిజర్వు ఫోర్స్ నియమించ నున్నామన్నారు. 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఈ సందర్భంగా గోదాములు, ఫంక్షన్ హాల్స్, రిసార్ట్స్, ఫాం హౌజ్‌లు తదితర ప్రాంతాలలో నిఘా టీములు రైడ్స్ జరుపుతాయన్నారు. 2391 మంది పోలీసులు, ఆరు కంపెనీల సిఆర్‌పిఎఫ్ బలగాలు, బందోబస్తు, విధులలో ఉంటాయని తెలిపారు. 20 ప్రత్యేక టీములు శాంతి భద్రతల, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు, తక్షణ చర్యలకు ఏర్పాటు చేశామన్నారు.

## రాష్ట్రంలో బిజెపి, బిఆర్‌ఎస్‌లను

# జీరోకు పరిమితం చేస్తాం

**(మొదటిపేజీ తరువాయి)**

పార్టీలు వారి పదేళ్ళపాలనలో దేశానికి, రాష్ట్రానికి చేసిందేమి లేదని, రాష్ట్రంలో బిఆర్‌ఎస్ పార్టీని సాగనంపింది ప్రజలు బిజెపిని కూడా గద్దె దింపేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మివేయడం, ప్రజా వ్యతిరేక చట్టాలను తీసుకురావడం, కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెట్టడం మినహా దేశ ప్రజలకు బిజెపి చేసింది శూన్యమని విమర్శించారు. దేశానికి దేశ ప్రజలకు పదేళ్ల పాలనలో చేసింది. చెప్పుకునేది లేకనే రామజపం వలిస్తుందని, అనాదిగా దేశ ప్రజలకు రాముడిపై ఉన్న భక్తికి కొదువలేదని అన్నారు. కుల, మత రాజకీయాలకు కాలం చెల్లిందని, ప్రజాస్వామ్య, లౌకిక పాలనను ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. దేశంలో కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి పాలనను ప్రజలు కోరుకుంటున్నారని, ఇండియా కూటమి పాలన ప్రస్తుత పరిస్థితిలో దేశాన్ని అవసరమన్నారు. ఖమ్మం పార్లమెంటు స్థానం నుంచి మిత్రపక్షాల మద్దతుతో పోటీ చేస్తున్న రామసహాయం రఘురాంరెడ్డి గెలుపు తథ్యమని, బిఆర్‌ఎస్, బిజెపి పార్టీలు రెండో స్థానం కోసం పోటీపడుతున్న పరిస్థితులు నెలకొన్నాయన్నారు. బిఆర్‌ఎస్ పార్టీకి ఇవి చిఇవరి గడియలని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులను వెతుక్కునే పరిస్థితి ఈ పార్టీదని, రాష్ట్రంలో పాగా వేసేందుకు బిజెపి చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకొని తీరతామని అన్నారు. రఘురాంరెడ్డి గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన మిత్రపక్షాల నాయకులు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్‌పాషా, సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు, జిల్లా నాయకులు కోనేరు సత్యనారాయణ, మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, అన్నవరపు సత్యనారాయణ, గెడ్డాడు నగేష్, నేరెళ్ల రమేష్, లగడపాటి రమేష్, చాంద్, పల్లపోతు సాయి, రావి రాంబాబు, లిక్కి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల తర్వాత ‘కారు’ పాత ఇనుప కొట్టుకే..

**(మొదటిపేజీ తరువాయి)**

ఉందన్నారు. సాగు నీటి ప్రాజెక్టులలో నీటిని నిల్వ చేయకుండా వర్షాకాలం తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కరువుకు కారణమని ప్రచారం చేస్తున్నారని మిషన్ భగీరథ లోపభూయిష్ట కారణంగా తాగు నీరు అందక పోతే అందుకు కాంగ్రెస్‌పై నిందలు వేస్తున్నారని తాగు, సాగునీరు కరువు అంటూ బిఆర్‌ఎస్ గోబెల్స్ ప్రచారానికి దిగిందని ఆరోపించారు. కమిషన్ల కక్కుర్తే రాష్ట్రంలో ఈ పరిస్థితికి కారణమైందన్నారు. ప్రజల పైన ప్రేమ కేసిఆర్‌కు లేదని రైతుల పట్ల చిత్తశుద్ధి లేదని ప్రాజెక్టుల సందర్శనకు రమ్మంటే రాలేదని శాసన సభకు రమ్మని ముఖ్యమంత్రి పిలిస్తే తొంటి విరిగిందని చెప్పిన కేసిఆర్ నల్గొండకు ఎలా వెళ్లారని పొంగులేటి ప్రశ్నించారు. మేడిగడ్డను చూసే సాహసం కేసిఆర్ చేయకపోవడం వెనక అపరాధ భావం ఉందన్నారు. 12 ఎంపి స్థానాలు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వాన్ని కూల్చుతారా అని పొంగులేటి ప్రశ్నించారు. కేసిఆర్ సంగతి తెలంగాణ ప్రజలకు తెలుసునని తెలిపిన మంత్రి 543 స్థానాల్లో 17 స్థానాల్లో పోటీ చేసి కేంద్రంలో మంత్రి అవుతారా ఖమ్మంలో డిపాజిట్ కూడా దక్కించుకోలేని అభ్యర్థి కేంద్రంలో మంత్రి పదవి లభిస్తుందా అని ప్రశ్నించారు. ఇండియా కూటమిలో అవకాశం లేదని దీనితో బిఆర్‌ఎస్, బిజెపిల పొత్తు బహిరంగమైందన్నారు. కేసులు, జైళ్ల నుంచి తప్పించుకునే యత్నంతో పాటు కాళేశ్వరం విద్యుత్ కొనుగోళ్ల విచారణ నుండి తప్పించుకునేందుకు బిజెపి ముందు మోకారిల్లాడన్నారు. కుల, మతాలకు అతీతంగా ప్రజలు ఓట్లు వేయాలని ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారెంటీలను అమలు చేశామని కోడ్ ముగియగానే 4.5 లక్షల ఇండ్లు నిర్మించి తీరుతామని పేద వారికి ఇండ్లు, ఇండ్ల స్థలం, ఆసరా పెన్షన్ అందించడంతో పాటు ఆగస్టు 15 లోపు రుణ మాఫీ చేస్తామని పొంగులేటి తెలిపారు. విద్యా, వైద్యానికి పెద్ద పీట వేస్తామని తాగునీరు, విద్యుత్ కొరత లేకుండా చూస్తామన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు బిజెపి, బిఆర్‌ఎస్ లను ఓడించి కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి, వైరా శాసన సభ్యులు రాందాస్ నాయక్, మాజీ మంత్రి చంద్రశేఖర్, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, మాజీ ఎంఎల్‌సి బాలసాని లక్ష్మినారాయణ, పోట్ల నాగేశ్వరరావు, రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, సిపిఐ నాయకులు ఎస్‌కె జానిమియా, సిపిఎం నాయకులు యర్రా శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకురాలు స్వర్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గొంతుకనై పనిచేస్తా

**(మొదటిపేజీ తరువాయి)**

వినిపిస్తానని పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవాభావంతో పనిచేసే తనకు అవకాశం కల్పించాలన్నారు. తెలంగాణ ప్రయోజనాలు, జిల్లా ప్రయోజనాలు లక్ష్యంగా పార్లమెంటరీ పార్టీ నాయకునిగా పనిచేశానన్నారు. మరోసారి తెలంగాణ వాణిని పార్లమెంటులో వినిపించడం కోసం కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలన్నారు. రాజకీయాల్లోకి రాక ముందే నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్టు పేరుతో సేవా కార్యక్రమాలు నిర్వహించానని మరో వైపు బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ట్రస్టీగా, ప్రజాప్రతినిధిగా విభిన్న రూపాలలో సేవలు అందించానన్నారు. రూ. 8వేల కోట్ల జాతీయ రహదారులను తీసుకు వచ్చిన ఘనత బిఆర్‌ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. పార్లమెంటు సభ్యునిగా రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు, నిధులపై పోరాడానని ఈ సందర్భంగా నామ గుర్తు చేశారు. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా అరుదైన గుర్తింపు పొంది ఖమ్మం ఖ్యాతిని దేశ వ్యాప్తం చేశానని ఆయన తెలిపారు. కారు గుర్తు కు ఓటేసి గెలిపించడం ద్వారా స్థానికునికి పట్టం కట్టాలని నామ విజ్ఞప్తి చేశారు.

**ప్రజల మనస్సులో నామ : ఎంపి వద్దిరాజు**

ఖమ్మం జిల్లా ప్రజల మనస్సులో నామ నాగేశ్వరరావు ఉన్నారని ఆయనకే తప్పక ఓటేసి పార్లమెంటు సభ్యునిగా గెలిపిస్తారని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. పార్లమెంటుకు నామను పంపిస్తే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని కాంగ్రెస్‌కు ఓటేస్తే నిష్ఫలమేనన్నారు. ప్రశ్నించే గొంతుక పార్లమెంటులో ఉండాలని ఎన్‌టిఆర్ స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చిన నామ నాగేశ్వరరావు అవినీతి, ఆరోపణలకు తావివ్వకుండా సేవా రంగంలో ముందు వరుసలో నిలిచారని వద్దిరాజు తెలిపారు. ఉత్తములను పార్లమెంటుకు పంపిస్తే ప్రజలకు మేలు జరుగుతుందని ఆయన తెలిపారు. మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్షులు, ఎంఎల్‌సి తాతా మధుసూదన్, మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య, కొండబాల కోటేశ్వరరావు,జెడ్పి ఛైర్మన్ లింగాల కమల్‌రాజు, డిసిసిబి మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, నాయకులు వీరునాయక్, తాజుద్దీన్, తిరుమలరావు, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# చివరి రోజు హోరెత్తిన ప్రచారం

**ప్రజాపక్షం/ ఖమ్మం :** పార్లమెంటు ఎన్నికల బహిరంగ ప్రచార చివరి రోజు ఖమ్మంలో కాంగ్రెస్, వామపక్షాలు మోటార్ సైకిల్ ర్యాలీతో హోరెత్తించాయి. స్థానిక డిగ్రీ కళాశాల నుండి ప్రారంభమైన మోటార్ సైకిల్ ర్యాలీ ఖమ్మం నగరంలోని ప్రధాన రోడ్ల వెంట సాగింది. రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి ప్రదర్శన అగ్రభాగాన ఓపెన్ టాప్ జీబులో ఉండగా వైరా రోడ్డు, బైపాస్, ఖమ్మం వన్‌టౌన్, టూటౌన్, త్రీటౌన్, ఖానాపురం హవేలీలో ర్యాలీ సాగింది. రఘురాంరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ర్యాలీలో వామపక్ష నాయకులతో పాటు కాంగ్రెస్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# మూడో దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : జిల్లాలో జరిగే లోక్‌సభ సాధారణ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది మూడవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు ఖమ్మం పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో రిటర్నింగ్ అధికారి, ఎన్నికల సాధారణ

**రిటర్నింగ్ అధికారి విపి గౌతమ్**

పరిశీలకులు డా॥ సంజయ్ జి కోల్టేతో కలిసి ఆన్‌లైన్ ద్వారా పోలింగ్ సిబ్బంది మూడవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఐదు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 1459 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని మూడవ దశ పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాల వారీగా పోలింగ్ సిబ్బందిని కేటాయించడం జరిగిందని తెలిపారు. మూడవ దశ ర్యాండమైజేషన్ లో పోలింగ్ కేంద్రాల వారిగా పోలింగ్ బృందాలను ఆన్‌లైన్ సాఫ్ట్‌వేర్ వినియోగించుకుని పారదర్శకంగా కేటాయించడం జరిగిందన్నారు. అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలకు మైక్రో అబ్జర్వర్లను కేటాయించడం జరిగిందన్నారు. జిల్లా పరిధిలో ఉన్న 86 లోకేషన్లలో ఉన్న 209 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలకు 157 మంది మైక్రో అబ్జర్వర్లను కేటాయించామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్‌వోలు, జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర శర్మ, కలెక్టరేట్ ఏవో అరుణ, ఎన్ఐసి కో ఆర్డినేటర్ రాంప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు కార్డు లేకున్నా ఓటు వేసే అవకాశం

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్) లేకున్నా 12 రకాల ప్రత్యామ్నాయ ఫోటో గుర్తింపు కార్డులలో ఏదో ఒకదానిని చూపించి తమ ఓటు హక్కును ఉపయోగించుకునే అవకాశం ఎన్నికల సంఘం కల్పించిందని ఖమ్మం పార్లమెంటు రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎపిక్ కార్డు లేని వారు ఆధార్ కార్డు, ఎంజిఎన్ఆర్ఈజిఎస్ జాబ్ కార్డు, బ్యాంక్, పోస్టాఫీస్ వారిచే జారీ చేసిన పాసుపుస్తకం, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆరోగ్యబీమా స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, ఎన్‌పిఆర్ కింద ఆర్‌జిఐ జారీ చేసిన స్మార్ట్ కార్డ్, పాస్‌పోర్టు ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర, రాష్ట్ర

**-12 రకాల గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి చూపించాలి**
**-రిటర్నింగ్ అధికారి విపి గౌతమ్**

ప్రభుత్వ ఉద్యోగులు, పిఎస్‌యులు, పబ్లిక్ లిమిటెడ్ సంస్థల ఉద్యోగులకు ఫోటోతో జారీ చేసిన ఐడి కార్డు, ఎంపి, ఎంఎల్ఎ, ఎంఎల్‌సిలకు జారీ చేసిన ఐడి కార్డులు, ప్రత్యేక వైకల్యం ఐడి కార్డు (యుడిఐడి) లలో ఏదో ఒక దానితో ఓటు వేయవచ్చునని ఆర్‌వో తెలిపారు. అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కును ఎన్ని పనులు ఉన్నా పోలింగ్ రోజు మే 13న సమయం కేటాయించి తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఆర్‌వో తెలిపారు.

# వైరాలో ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం



ప్రజాపక్షం/వైరా: లోక్‌సభ ఎన్నికల్లో తమ ఓట్లన్నీ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి రామసాయం రఘురాంరెడ్డికి అండగా ఉంటామని వైరా పట్టణ ఆర్యవైశ్యులు శనివారం వాసవి కళ్యాణ మండపంలో ఎంపి అభ్యర్థి రఘురాంరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్‌తో కలిసి ఆత్మీయ సమ్మేళనంలో ఏర్పాటు చేసి మద్దతు తెలిపారు. మతతత్వ బిజెపి విధానాలను తిప్పికొట్టేందుకు ఈ ఎన్నికల్లో సంపూర్ణంగ కాంగ్రెస్‌కే ఓటేస్తామని అన్నారు.

**బిఆర్ఎస్, బిజెపిలను నమ్మవద్దు: రఘురాంరెడ్డి**

పదేళ్ళు అధికారంలో ఉండి బిఆర్ఎస్ రాష్ట్రానికి ఏమి చేయలేదని, కెసిఆర్ రూ.7లక్షల కోట్ల అప్పుల భారం ప్రజల నెత్తిపై వేసి దిగిపోయాడని కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి అన్నారు. మతతత్వ బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ప్రమాదకరంలోకి నెట్టిందని తెలిపారు. జిల్లాలోని ముగ్గురు మంత్రులు, రాజ్యసభ సభ్యురాలు, ఎమ్మెల్యేల సమన్వయంతో ప్రజాసేవ చేసుకుంటానని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

**మోదీని గద్దె దించుదాం: ఎమ్మెల్యే రాందాస్‌నాయక్**

ప్రజలందరి సహకారంతో రాష్ట్రంలో కెసిఆర్‌ను ఇంటికి పంపామని, ఇక కేంద్రంలోని మోదీని ఈ ఎన్నికల్లో గద్దె దించుదామని వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ఇండియా కూటమి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని అన్నారు. రాహుల్‌గాంధీని ప్రధాని చేసుకుందామని తెలిపారు. ప్రజలంతా కాంగ్రెస్‌కే ఓటేయాలని కోరారు. మిట్టపల్లి నాగి ఆధ్వర్యంలో మిట్టపల్లి రాఘవరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు వెంకటకృష్ణ, కట్ట రంగారావు, కమర్తపు నాగేశ్వరరావు, ప్రవీణ్, కొప్పురావూరి సుమంత్, సింగరాయపాలెం ఎంపిటిసి కృష్ణార్జునరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, ముదిరెడ్డి నిరంజన్‌రెడ్డి, విజయబాయి, సిపిఎం డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు లింగాల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో నామ తనయుల ప్రచారం



ప్రజాపక్షం/వైరా: వైరా మండలం విప్పలమడక గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి ఎంపి నామా నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ నామ తనయులు ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో నామా తనయులు నామ పృథ్వీతేజ, భవ్యతేజ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. కెజి సిరిపురం గ్రామంలో తండ్రి గెలుపు కోసం వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నామ తనయులు పూజలు నిర్వహించారు. ప్రచార సందర్భంగా గ్రామాల్లో నామ తనయులకు స్థానిక ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా నామ తనయుడు పృధ్వితేజ మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో తన తండ్రిని ఎంపి అభ్యర్థిగా గెలిపించాలని కోరారు. గత మూడు దశాబ్దాలుగా నామ ముత్తయ్య ట్రస్ట్ పేరుతో ఖమ్మం జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. పేదలను ఆదుకోవడమే తమ లక్ష్యమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. పార్లమెంటులో ప్రతిపక్ష నేతగా మాట్లాడి ఎన్నో ప్రత్యేక నిధులు తీసుకొచ్చారని అన్నారు. రైతుల సంక్షేమం కోసం పాటుపడ్డారని అన్నారు. ఈ కార్యక్రమంలో నామ తమ్ముడు తనయుడు సాయిరాం, విప్పలమడక, కెజి సిరిపురం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాణాల వెంకటేశ్వర్లు, కొత్తా వెంకటేశ్వరరావు, మేడా శ్రీనివాసరావు, యండ్రాతి గోపాలరావు, పలువురు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులు సిపిఐ లో చేరిక



ప్రజాపక్షం/ చింతకాని : బిఆర్ఎస్ నాయకులు రాచకొండ అంజయ్య భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)లో తన అనుచరులతో కలిసి చేరారు. శనివారం సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ సమక్షంలో అంజయ్య పార్టీలో చేరారు. బాగం హేమంతరావు ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. భారత కమ్యూనిస్టు పార్టీ నియమ నిబంధనలకు లోబడి నడుకుంటానని పార్టీ ప్రజా ఉద్యమాల్లో పాల్గొంటానని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ నిరంతరం ప్రజల పక్షానే నిలుస్తుందని ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా పని చేస్తుందన్నారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు, తోట రామాంజనేయులు, మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జునరావు, కూచిపూడి రవి, సిపిఐ నాయకులు మాజీ సర్పంచ్ రాంచందర్ రావు, మాజీ ఎంపిటిసి తుపాకుల సైదులు, లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మందడపు నాగయ్యకు సిపిఐ నేతల నివాళి



ప్రజాపక్షం/ మధిర : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) సీనియర్ సభ్యులు మందడపు నాగయ్యకు సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ సహా పలువురు నివాళులర్పించారు. మల్లవరం గ్రామంలో నాగయ్య దశ దిన కర్మ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సుదీర్ఘ కాలం కమ్యూనిస్టు పార్టీ సభ్యులుగా పనిచేసి మల్లవరం గ్రామంలో బలమైన పార్టీ నిర్మాణానికి, నాయకత్వానికి నాగయ్య దన్నుగా నిలిచారన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు మందడపు రాణి, తోట రామాంజనేయులు, ఏపూరి రవీంద్రబాబు, జిల్లా సమితి సభ్యులు పావులూరి మల్లికార్జున్, కూచిపూడి రవి, తూము రోషన్‌కుమార్, ఊట్ల కొండలరావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్, నాయకులు పెరుమాళ్ళపల్లి ప్రకాష్‌రావు, చావా మురళీకృష్ణ, చెరుకూరి వెంకటేశ్వరరావు, మంగళగిరి రామాంజనేయులు, సత్యనారాయణ, మచ్చా వెంకటేశ్వరరావు, అశోక్ తదితరులు ఉన్నారు.

# బిజెపి కూటమి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



ప్రజాపక్షం/ మధిర : బిజెపి ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు విజయాన్ని కాంక్షిస్తూ మధిర పట్టణంలో శనివారం బిజెపి కూటమి ఆధ్వర్యంలో భారీ బైకు ర్యాలీ నిర్వహించారు. బిజెపి, టిడిపి, జనసేన, ఎమ్మార్పిఎస్ కూటమి శ్రేణులు అధికసంఖ్యలో పాల్గొని బిజెపి ఎంపి అభ్యర్థి తాండ్ర వినోద్‌రావును కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు మల్లాది హన్మంతరావు, బిజెపి పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్, జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు, బిజెవైఎం నాయకులు కాసిన నాగభూషనం, కుక్కల రాము, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల వద్ద సౌకర్యాల పట్ల అప్రమతం





ప్రజాపక్షం/నేలకొండపల్లి : పోలింగ్ కేంద్రాల వద్ద కనీస సౌకర్యాల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని మండల కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారి, నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య హెచ్చరించారు. మండలంలోని సుర్దేపల్లి తదితర పోలింగ్ కేంద్రాలను శనివారం పరిశీలించారు. ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...పోలింగ్ విధులకు వచ్చే అధికారులకు,సిబ్బది కి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. ఏర్పాట్లు పై పంచాయతీ కార్యదర్శి ఇతర శాఖల అధికారులు, సిబ్బంది తో సమన్వయం చేసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల గదులు చీకటి లేకుండా వెలుగు ఉండేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. విద్యుత్ సౌకర్యం, తాగునీటి ఏర్పాట్లు తదితర సౌకర్యాల పై అప్రమతంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి,ఇరిగేషన్ డీఈఈ మన్మధరావు, పంచాయతీ కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు



**ప్రజాపక్షం/కల్లూరు:** 13వ తేదీ జరగబోతున్న పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా జరిగేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఆర్డీవో రాజేంద్ర తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. పోలింగ్ కేంద్రంలోకి సెల్ ఫోను అహ్వానించేది లేదని ఈ విషయమై ఓటర్లు గమనించి జాగ్రత్త పాటించాలని ఓటర్లకు సూచించారు. అదేవిధంగా చిన్నపిల్లలను కూడా కేంద్రంలోనికి రానివ్వమని వివరించారు. సత్తుపల్లి, నియోజకవర్గంలో తల్లాడ, కల్లూరు, పెనుబల్లి, వేంసూరు, సత్తుపల్లి, మండలాల పరిధిలో 294 పోలింగ్ కేంద్రాలు ఉండగా 2.43,460 ఓట్లు ఉన్నాయని వాటి పరిధిలో పూర్తిస్థాయిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ పోలింగ్కు వైద్య ఆరోగ్యశాఖ, అంగన్వాడీ, ఐకెపి, పంచాయతీ రాజ్, పోలీస్ తదితర శాఖలు భాగస్వాములు అవుతున్నట్లు ఆర్డీవో రాజేంద్ర తెలిపారు

## కల్లూరు మండలంలో 144 సెక్షన్ అమలు

**ప్రజాపక్షం/కల్లూరు:** 13వ తేదీ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా మండల పరిధిలోని 31 గ్రామ పంచాయతీలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని కల్లూరు ఎస్సై షేక్ షాకీర్ తెలిపారు. మండలంలో 63 పోలింగ్ కేంద్రాలును ఆరు రూట్లుగా విభజించి రూటుకు ఒక ప్రత్యేక పోలీస్ సిబ్బంది అధికారులు బాలాజీ, ఇర్షాద్ , మల్లికార్జున్, రాంబాబు, శ్రీనివాసరెడ్డి, ఏఎస్ఐ చారిలతోపాటు మొత్తం 77 మంది ఉంటారని ఎస్ఐ తెలిపారు. 72 గంటల పాటు 11 , 12, 13 తేదీ వరకు మద్యం షాపులు పూర్తిగా బంద్ లో ఉంటాయని ఎస్ఐ పేర్కొన్నారు. ప్రత్యేక నియోజకవర్గ ఏసిపి రఘు ఆధ్వర్యంలో వెంకటేష్ గౌడ్ నరసయ్య లు నియోజకవర్గం మొత్తం ప్రత్యేకంగా అనునిత్యం పర్యవేక్షిస్తూ ఉంటారని పేర్కొన్నారు. సమస్యాత్మక గ్రామాలలో ప్రత్యేక దృష్టి సారించినట్లు వివరించారు. ప్రజలందరూ సహకరించాలని ఎస్సై కోరారు. పోలింగ్ కేంద్రాల వద్ద గుంపులు గుంపులుగా తిరగవద్దని పోలింగ్ కేంద్రాలు వద్ద వంద మీటర్లు దాటి లోపల కు రావద్దని ఇట్టి విషయమై పోలీస్ అధికారులకు సిబ్బందికి ఓటర్లు సహకరించాలని నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని నిబంధనలు వ్యతిరేకిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై శాఖ తెలిపారు. మండలంలో శాంతిభద్రతలకు సంబంధించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు సహకరించాలని ఎస్సై కోరారు.

## పడిగెల ముసలమ్మ గుడి నిర్మాణానికి చందా మధు విరాళం



**ప్రజాపక్షం/కరకగూడెం:** కరకగూడెం మండలం వెంకటాపురం పంచాయితీ దేవరనాగారం గ్రామంలో చందావారి ఇలా వేల్పు అయిన పడిగెలు గుడి నిర్మాణానికి రూ.15 వేల విలువ గల సిమెంట్ పోల్స్, రేఖులను శనివారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల చరిత్ర కలిగిన ముసలమ్మ ఆలయంలో కొలువు ఉంటున్న పడిగెలకు ఆలయ నిర్మాణం లేక పోవడంతో మా నాన్న చందా నరసింహారావు జ్ఞాపకార్థంగా ఆలయ నిర్మాణం కోసం విరాళంగా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి దాట్ల మోహన్ రావు, గ్రామ పెద్దలు ఈసం స్వామి, గొగ్గలి బాబురావు, లక్ష్మయ్య, పాయం సత్యం తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ తోనే దేశాభివృద్ధి సాధ్యం



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** బీజేపీ తోనే దేశాభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం అభ్యర్థి తాండ్ర విజయాన్ని కాంకిస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...దేశంలో మూడో సారి కూడ మోడీ ని ప్రధాని చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. మోసపూరిత మాటలు తో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కు ఓట్లు అడిగే హక్కు లేదని అన్నారు. ప్రజా సమస్యలను విస్మరించిన బీఆర్ఎస్ ను ప్రజలు తిరస్కరించారని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే మళ్లీ బీజేపీ రావాలని అన్నారు. ఖమ్మం లో బీజేపీ గెలుపు ను ఆపటం ఎవరి తరం కాదని అన్నారు. మండలం లోని మోటాపురం లో బీజేపీ జిల్లా నాయకురాలు చావా గిరిజాలక్ష్మి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీజెపీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి లు కృష్ణారావు, పాగర్తి సుధాకర్, షర్ఫుద్దీన్, సూరిబాబు, సయ్యద్ మోహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి సంపద కోసమే నరమేధం

**-ఆపకుంటే ప్రతి ఘటన తప్పదు**
**-సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్**



**ప్రజాపక్షం/ ఖమ్మం :** ప్రకృతి సంపద కోసమే ఛత్తీస్‌గఢ్‌లో బిజెపి సర్కార్ నర మేధం సృష్టిస్తుందని అపారమైన ఖనిజ, అటవీ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే ప్రయత్నంలో భాగమే ప్రభుత్వ హత్యలని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. ఛత్తీస్‌గఢ్‌లో జరుగుతున్న నర మేధం పై భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మంజిల్లా పక్షాన శనివారం పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. దండకారుణ్యంలో అపారమైన ఖనిజ సంపద దాగి ఉందని ఆ సంపదను ఇప్పటికే కొన్ని కార్పొరేట్ శక్తులకు లీజుల పేరుతో దారాదత్తం చేశారని దానికి అడ్డుగా నిలుస్తున్న వారందరిని మావోయిస్టుల పేరుతో హతమారుస్తున్నారని ప్రసాద్ తెలిపారు. సైద్ధాంతిక వైరుధ్యాలు ఉన్న మావోయిస్టు పార్టీ పంథా వేరైనా ప్రభుత్వం ఇలా నర మేధానికి పాల్పడడం సరైంది కాదన్నారు. చర్చలు జరిపే అవకాశం ఉన్నా బంధించి విచారణ జరిపే అవకాశం ఉన్నప్పటికీ అవేవి తమకు పట్టవన్నట్లుగా కనపడితే కాల్చివేత పద్ధతిని అమలు చేస్తున్నారని ప్రసాద్ తెలిపారు. బిజెపి ధోరణి ఇలాగే కొనసాగితే ప్రకృతి సంపదను కాపాడే వారి పైనా, ప్రజా హక్కుల కోసం పోరాడుతున్న వారి పైనా సామాజిక, రాజకీయ కార్యకర్తల పైనా ఇదే రీతి అవలంభిస్తారని ప్రసాద్ తెలిపారు. కార్పొరేట్ల కోసమే వేలాది మంది మిలటరిలను దించి ప్రాణాలను బలిగొంటున్నారని ఇందులో పార్టీ కార్యకర్తల కంటే అమాయక గిరిజన యువకులే ఎక్కువగా ఉన్నారని మహిళలను సైతం వదిలి పెట్టడం లేదని పోటు ప్రసాద్ తెలిపారు. ఛత్తీస్‌గఢ్‌లో జరుగుతున్న నరమేధంపై సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని పోలీస్ ఉన్నతాధికారులు, ముఖ్యమంత్రులే మృతుల గురించి ప్రకటనలు చేయడం పలు అనుమానాలకు తావిస్తుందని ప్రసాద్ తెలిపారు. నరమేధం ఆపివేయాలని దండకారుణ్యంలో ప్రకృతి సంపదకు సంబంధించిన అన్ని లీజులను రద్దు చేయాలని ఏడాది కాలంగా జరుగుతున్న పాశవిక ప్రభుత్వ హత్యాకాండపై విచారణ జరిపించాలని సిపిఐ డిమాండ్ చేస్తుందని ప్రసాద్ తెలిపారు.

## మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీతో వృథాగా పోతున్న నీరు



**హైస్కూల్ గ్రౌండ్‌లో పేరుకుపోయిన మురుగునీరు**

**ప్రజాపక్షం/కారేపల్లి:** సింగరేణి గ్రామపంచాయతీలో హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో గత మూడు నెలలుగా మిషన్ భగీరథ పైప్‌లైన్ పగిలిపోవడం వలన క్రీడా స్థలం ప్రాంగణం మొత్తం మురుగునీటితో నిండిపోయింది. స్థానిక క్రీడాకారులు అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా కనీసం పట్టించుకోవడం లేదు. స్థానిక క్రీడాకారులు వాకర్స్ హైస్కూల్ గ్రౌండ్‌లో నిండిపోయిన నీరును స్వయంగా క్రీడాస్థలాన్ని బాగు చేయడం జరిగింది. అధికారులు,ప్రజాప్రతినిధులు హైస్కూల్ గ్రౌండ్‌ని గుంటలుగా ఏర్పడి నీరు నిలిచిపోవడం వలన ఆడుకోవడం ఇబ్బందిరకంగా ఉంది. కావున ప్రజాప్రతినిధులు గ్రౌండ్‌లో మట్టి తొలగించగలరని క్రీడాకారులు కోరారు. ఈ కార్యక్రమంలో జాన్ వెస్లీ కాకటి సాయి, గంగరబోయిన మురళి, దామెర్ల నాగరాజు, సన్నీ చందు, బట్టు పవన్, కళ్యాణ్, సుమంత్, తరుణ్‌సాయి తదితరులు పాల్గొన్నారు.

# అంతా గప్‌చిప్

**- ముగిసిన ఎన్నికల ప్రచారం**
**- మొత్తం 9,88,238 మంది ఓటర్లు**
**- రేపు ఉ.7 గం. నుండి సా.4 గం. వరకు పోలింగ్**

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** హోరెత్తిన ఎన్నికల ప్రచారం శనివారం సా.5గం.తో ముగిసింది. దీంతో మైకుల మోతలు, డప్పు చప్పుళ్లు, నాయకుల ఊకదంపుడు ప్రసంగాలు, కార్యకర్తల చిందులు, ఆయా పార్టీల జెండాల రెపరెపలు అంతా గప్‌చిప్ అయ్యాయి. ఇక శనివారం రాత్రి నుండి రహస్య ప్రచారాలు, మంతనాలు, అప్పగింతలు, అమ్మకాలు కొనసాగనున్నట్లు పెద్దఎత్తున ప్రచారం సాగుతోంది. భద్రాద్రి కొత్తగూడె ం జిల్లాలో ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాలు మిళితమై ఉన్నాయి. ఖమ్మం పార్లమెంట్ స్థానంలో అశ్వారావుపేట, కొత్తగూడెం ఉండగా, మహబూబాబాద్ పార్లమెంట్ స్థానంలో ఇల్లెందు, పినపాక, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గాలు కలిసున్నాయి. ఖమ్మం పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ నుండి రామసహాయం రఘురామిరెడ్డి, బిఆర్ఎస్ నుండి నామా నాగేశ్వరరావు, బిజెపి నుండి తాండ్ర వినోద్ కుమార్ పోటీ పడుతున్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ నుండి పోరిక బలరాం నాయక్, బిఆర్ఎస్ నుండి మలోత్ కవిత, బిజెపి నుండి అజ్మీరా సీతారాం నాయక్ పోటీలు ఉన్నారు. వాస్తవానికి మూడు పార్టీలు పోటీలో ఉన్నప్పటికీ ప్రధానంగా కాంగ్రెస్, బిఆర్ఎస్ ల మధ్యే పోటీ నెలకున్నట్లు తెలుస్తోంది.

**ఉ.7 గం. నుండి సా. 4 గం. వరకు పోలింగ్ ...**

జిల్లా వ్యాప్తంగా 988238 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు479626 మంది ఉండగా మహిళా ఓటర్లు 508550 ఉన్నారు. వీరిలోనూ థర్డ్ జండర్ 62 మంది, ఎన్ఆర్ఐలు 54 మంది ఉన్నారు. ఇప్పటికే ఓటర్ స్లిప్పులను అధికారులు ఓటర్లకు అందజేశారు. ఉదయం 7 గం. నుండి సాయంత్రం 4 గం.వరకు ఓటింగ్ ప్రక్రియ కొనసాగనుంది.

# సిపిఎం నుండి బహిష్కరణ

**ప్రజాపక్షం/భద్రాచలం :** సిపిఎం పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించి కాంగ్రెస్ పార్టీలో చేరిన భీమవరపు వెంకటరెడ్డి, చేగొండి శ్రీనివాస్‌లను ఆ పార్టీ శనివారం సస్పెండ్ చేసింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ భీమవరపు వెంకటరెడ్డి రాజీనామా లేఖను పంపినట్లు సోషల్ మీడియాలో పోస్టు చేశారని, కానీ సిపిఎం కార్యాలాయనికి అలాంటి లేఖ ఇంత వరకు అందలేదన్నారు. విధానాలు నచ్చక పోవడం వల్ల కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ఆయన చెప్పారని, దీనిని ప్రజలు ఆలోచిస్తారని చెప్పారు. వెంకటరెడ్డితో పాటు చేగొండి శ్రీనివాస్‌ను కూడా పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఎంబి నర్సారెడ్డి, వైవి రామారావు, నాగరాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల పండుగకు పట్టణం నుంచి పల్లెకు..

**రద్దీగా మారిన జాతీయ రహదారులు**

**ప్రజాపక్షం/కల్లూరు:** ఐదేళ్లకోసారి వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో భాగస్వాములు కావాలని ఉద్దేశంతో ఆసక్తితో ఓటర్లు పట్టణం నుంచి తమ సొంత ఊరు లకు తరలి వస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా హైదరాబాదులో స్థిరపడిన ఉద్యోగులు కార్మికులు వారంతా సొంత ఊర్లకు బయలుదేరి రావడంతో రైలు, ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు బస్సులు సీట్లన్నీ నిండుకుంటున్నాయి. మరోవైపు సరిపడా బస్సులు లేనందున ప్రైవేటు పై ఆధారపడుతున్నారు. ఇప్పటికే మండల పరిధిలోని పలు గ్రామాలకు పట్టణం నుంచి పల్లెకు చేరుతున్నారు. తమ విలువైన ఓటును వినియోగించుకునేందుకు నానా తంటాలు పడుతూ సొంత గ్రామాలకు వస్తున్నారు. ఓట్లు పండుగకు గ్రామాల్లో కొన్ని కుటుంబాలలో హడావుడి కనపడుతుంది. గ్రామాల్లో పాతవారే కొత్త కొత్త గా కనబడుతున్నారు. ఈ విధంగా గృహాలలో సందడి కనబడుతుంది. ఇప్పటికే తమ ఓటును వినియోగించుకునేందుకు స్థానికంగా ఉన్న నాయకులతో మాట్లాడి ఖర్చుల నిమిత్తం దూర ప్రాంతాలలో నివాసం ఉంటున్న వారిని రప్పించేందుకు అన్ని ఖర్చులను భరించేందుకు వాహనాలతో రప్పిస్తున్నట్లు గ్రామాల్లో చర్చలు జరుగుతున్నవి.

# కవితను భారీ మెజార్టీతో గెలిపించండి

**-జెడ్‌పిటిసి కామిరెడ్డి శ్రీలత**



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** మహబూబాబాద్ బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎంపి అభ్యర్థి మాలోత్ కవితని భారీ మెజార్టీతో గెలిపించాలని జెడ్‌పిటిసి కామిరెడ్డి శ్రీలత అన్నారు. శనివారం కృష్ణసాగర్ గ్రామ పంచాయితీలో రాష్ట్ర మాజీ ప్రభుత్వ, పినపాక మాజీ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో ఎంపి అభ్యర్థి మాలోత్ కవితని గెలిపించాలని కోరుతూ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉపాధి హామీ పనులు చేస్తున్న ప్రజలను కలిసి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గతంలో బిఆర్ఎస్ పార్టీ రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, రైతు భీమా లాంటి అద్భుతమైన పథకాలు అందించినట్లు పేర్కొన్నారు. గత శాసన సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని, ఎన్నికల హామీలు అమలు చేయడం లేదని ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఎంపి ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. కాంగ్రెస్ నేతలు ఇచ్చిన హామీలు నెరవేరాలంటే బిఆర్ఎస్ గెలవాలని, ఈ ఎన్నిక తెలంగాణ భవిష్యత్తను తలరాతను మార్చే ఎన్నిక ఎవరు మనకు మేలు చేశారో వాళ్ళని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోడెం వెంకటేశ్వర్లు, నాయకులు రాజేష్, యశ్వంత్, యుగంధర్, రాజు, రామకృష్ణ, బద్రి, పడిగయ్య, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీని ప్రధానిని చేద్దాం



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** మండల కేంద్రంలో చివరి రోజు కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాయం రామనరసయ్య ఆధ్వర్యంలో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కోసం ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి, కేంద్రంలో సోనియమ్మ, రాహుల్‌గాంధీతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన తెచ్చుకున్నామని కేంద్రంలో కూడా ఇందిరమ్మ పాలన తీసుకురవాలంటే, రాహుల్‌గాంధీ ప్రధాని కావాలంటే బలరాం నాయక్ భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే ఐదు గ్యారంటీలు ప్రకటించారని ఎలక్షన్ అయిపోయాక మిగతా గ్యారెంటీతో పాటు రైతు రుణ మాఫీ కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి పడిగ సమ్మయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఆళ్లపల్లి వైస్ ఎంపిపి రేసు ఎల్లయ్య, టిడిపి మండల అధ్యక్షులు పరమేశ్వర చారి, కాంగ్రెస్, సిపిఐ, టిడిపి నాయకులు సిరినోముల శ్రీనివాసరావు, బుర్ర వెంకన్న, మహమ్మద్ అతాహర్, కరకపల్లి సుధాకర్, నులకతాటి శ్రీను, దీకొండ మల్లేష్, ఎల్లబోయిన నవీన్, సాయి, కృష్ణార్జున్, రాము, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డిని గెలిపిద్దాం

**ప్రజాపక్షం/సత్తుపల్లి రూరల్:** ఖమ్మం పార్లమెంటుకు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రామసహాయం రఘురామిరెడ్డిని గెలిపిద్దామని పొంగులేటి శ్రీ లక్ష్మి అన్నారు. శనివారం సత్తుపల్లి మండల పరిధిలోని రుద్రాక్ష పల్లి, బుగ్గపాడు గ్రామాలలో జరిగిన సభలలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తో కలిసి కలిసి ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన వెంటనే రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ కూడా ఆగస్టు 15 కల్లా పూర్తి చేయడం జరుగుతుందని శ్రీ లక్ష్మి అన్నారు. ఖమ్మం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి విజయం సాధించడం ద్వారా రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవ్వటం ఖాయమన్నారు. అప్పుడు జాతీయస్థాయిలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అన్ని సంక్షేమ పథకాలు రాష్ట్రంలోనూ అమలు అవుతాయన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ మట్టా డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో తనకు వచ్చిన మెజార్టీకి రెట్టింపు రావాలన్నారు. ఎల్లప్పుడూ ప్రజల్లోనే ఉంటానన్నారు. ఇచ్చిన మాట తప్పకుండా అమలు చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బుగ్గపాడు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు. రుద్రాక్ష పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో మోటర్ బైక్ ర్యాలీ నిర్వహించారు.

# బిఆర్ఎస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** బిఆర్ఎస్ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని పినపాక పట్టినగర్ మాజీ ఎంపిటిసి, బిఆర్ఎస్ జిల్లా మహిళా నాయకురాలు తోటమల్ల సరిత అన్నారు. శనివారం పినపాక పట్టినగర్ గ్రామ పంచాయితీలో రాష్ట్ర మాజీ ప్రభుత్వ విప్, పినపాక మాజీ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో మహబూబాబాద్ బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎంపి అభ్యర్థి మాలోత్ కవితని గెలిపించాలని కోరుతూ ఆమె ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ఓటు వెయ్యాలని ప్రచారంతో పాటు వారితో కలిసి పని చేసి ఓటును అభ్యర్థించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గతంలో బిఆర్ఎస్ పార్టీ రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, రైతు భీమా వంటి అద్భుతమైన పథకాలు అందించినట్లు పేర్కొన్నారు. గత శాసన సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని, ఎన్నికల హామీలు అమలు చేయడం లేదని ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీకి ఎంపి ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. కాంగ్రెస్ నేతలు ఇచ్చిన హామీలు నెరవేరాలంటే బిఆర్ఎస్ గెలవాలన్నారు. ఈ ఎన్నిక తెలంగాణ భవిష్యత్తును తలతరాను మార్చే ఎన్నిక అని, ఎవరు మనకు మేలు చేశారో వాళ్ళని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణకు శ్రీరామరక్ష సాగునీళ్ల మెడికల్ కాలేజీలు, నిరంతరం కరెంట్ కేసీఆర్ కిట్టు ఎన్నో సంక్షేమ పథకాలు అమలయ్యాయని, కాంగ్రెస్ వచ్చాక అవన్నీ అమలు కావడం లేదన్నారు. తెలంగాణ ప్రయోజనాల కోసం ఢిల్లీలో కొట్లాడేందుకు ఎంపి అభ్యర్థి మాలోత్ కవితని గెలిపించుకోవాలని కెరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సాగు నీరు అందక, కరెంటు కోతలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని , డిసెంబర్ 9న పంట రుణాలు రెండు లక్షల మాఫీ చేస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం మాట తప్పిందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్‌నే శ్రీరామరక్ష అని, ఆయన హయాంలోనే అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మెగా రెన్యువల్ క్యాంప్



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో క్రాప్ లోన్ తీసుకున్న కస్టమర్లందరినీ రెన్యువల్ చేసుకోవాలని రీజినల్ ఆఫీసర్ ఎం సత్యనారాయణ తెలిపారు. శనివారం మండల పరిధిలోని నకిరిపేట, ఉప్పుసాక గ్రామంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రీజినల్ ఆఫీసర్ ఎం సత్యనారాయణ అధ్యక్షతన మెగా రెన్యువల్ క్యాంప్‌ను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రాస్ లోన్ రెన్యువల్ చేసుకోవడం వల్లన ఉపయోగాలు, రెన్యువల్ చేసుకోకపోతే వచ్చే నష్టాలను వివరించారు. అదే విధంగా కొత్త లోన్ల గురించి కేవైసీ అప్‌డేట్, బ్యాంక్ ఇన్సూరెన్స్ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మీకు ఎటువంటి సందేహాలు, సలహాల కోసం బూర్గంపాడు ఎస్‌బిఐ బ్రాంచ్ నందు సంప్రదించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్, ఎఫ్ఓఎస్, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, లకావత్ బాబు, బాలరాజు, వివోఏ శ్రీదేవి, నాగమణి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బిజెపితోనే అభివృద్ధి సాధ్యం



**ప్రజాపక్షం/చంద్రుగొండ :** ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని బిజెపి మండల అధ్యక్షులు భోగి కృష్ణ అన్నారు. శనివారం బిజెపి పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావును గెలిపించాలని 200 బైక్‌లతో మండల వ్యాప్తంగా ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండ్ర వినోద్‌రావును గెలిపిస్తే రెండేళ్లలో అర్హులైన ప్రతి ఒక్కరికి కేంద్ర ప్రభుత్వ పథకాలు మీ ఇంటికి అందజేస్తామని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు కుమార్ నాయక్, గుగులోత్ రాజేష్, రవీందర్‌రెడ్డి, రఘుపతిరావు, మోహన్ నాయక్, గడ్డం శ్రీను, సురేష్, రవి,సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఆర్ఆర్ ఎన్నికల ప్రచారం హోరు



**ప్రజాపక్షం/ములకలపల్లి:** తిమ్మంపేట పంచాయితీలో గల తిమ్మంపేట గ్రా మంలో అశ్వారావుపేట నియోజకవర్గం శాసన సభ్యులు జారే ఆదినారాయణ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామ్ సహాయం రఘురాంరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి గడప గడపకు తిరుగుతు ప్రజలకు గతంలో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పథకాలను వివరించారు. ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు గౌరీ నాగేశ్వరరావు, సిపిఎం గ్రామ నాయకులు రజినేని రాజు, కాకర్ల సుధాకర్, టిడిపి గ్రామ నాయకులు తాలపెల్లి రాములు, కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు డాక్టర్ వెంకటేశ్వర్లు, కటికనేని ఆదిత్య, పుపాల సునీల్, పోతుకంటి కృష్ణ, కొండ్రు రవి, సోయం నాగరాజు, రాయల రమేష్, రాయల చంద్రం, రాయల రఘువులు, చుక్క సతీష్, పుపల ప్రదీప్, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో గేదె మృతి



**ప్రజాపక్షం/ములకలపల్లి:** జగన్నాధపురం గ్రామ పంచాయితీ పరిధిలో గల నల్లివారిగూడెం గ్రామానికి చెందిన నందమూరి రాజాకు చెందిన గేదె విద్యుత్ షాక్ తో మృతి చెందిన సంఘటన శనివారం ఉదయం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే నల్లివారిగూడెం గ్రామానికి చెందిన నందమూరి రాజ తన గేదెలను రోజు వారీ లాగే పొలంలో మేతకు తోలినాడు, పోలంలో రైతు ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ అతితక్కువ ఎత్తులో ఉండటంతో అటుగా వెళ్లిన గేదెలకు విద్యుత్ వైర్లు తగలడంతో మృతి చెందిందని, దీని విలువ సుమారు రూ 70వేలు ఉంటుందని రైతు వాపోతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



**ప్రజాపక్షం/కారేపల్లి:** రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన ఘటన సింగరేణి మండలంలో చోటు చేసుకుంది. అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు పలువురు వాహనదారుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కారేపల్లి క్రాస్ రోడ్డు నుంచి వస్తున్న మోటార్ సైకిల్ కారేపల్లి నుంచి క్రాస్ రోడ్డు వైపు వెళుతున్న మోటార్ సైకిల్ ఢీకొన్నాయి. ప్రమాదవశాత్తు మోటార్ సైకిల్‌పై నుండి మహిళ క్రింద పడడంతో వెనుక నుండి వస్తున్న మరో వాహనం మహిళపై నుండి వెళ్లడంతో తీవ్ర గాయాలు కావడంతో మహిళ చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు డాక్టర్ సురేష్ తెలిపారు. మృతి చెందిన మహిళ వివరాలు చింతల లక్ష్మి(34) కారేపల్లి క్రాస్ రోడ్డులో నివసిస్తున్నట్లు తెలిపారు. పోలీస్ సమగ్ర దర్యాప్తు చేస్తే ఘటనకు గల పూర్తి కారణాలు తెలిసే అవకాశం ఉంది.

# మిత్రపక్షాల ఆధ్వర్యంలో పాల్వంచలో భారీ ర్యాలీ



- బిజేపి, బిఆర్ఎస్‌లకు జిల్లాలో స్థానం లేదు
- ఎంఎల్ఏ కూనంనేని



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం (పాల్వంచ) :** సిపిఐ, సిపిఎం, టిజేఎస్ బలపరిచిన ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి ఎన్నికల గుర్తు హస్తం ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివ రావు అన్నారు. మిత్రపక్షాల అభ్యర్థి రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ శనివారం పాల్వంచ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ము ందుగా పెద్దమ్మతల్లి ఆలయంలో కూనంనేనితోపాటు పొంగులేటి కుమారుడు హర్షరెడ్డి, మిత్రపక్షాల నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జరిగిన ర్యాలీలో కూనంనేని మాట్లాడుతూ దేశాన్ని నరేంద్రమోడి సర్వనాశనం చేశారు. ఇప్పుడు మళ్లీ కల్లబొల్లి మాటలతో ఓట్లు దండుకునేందుకు వస్తున్నారని అన్నారు. దేశ సంపదను కార్పోరేట్లకు కట్టబెట్టి ప్రజలను నయవంచనకు గురిచేశారని, హిందుత్వ ఎజెండాతో ముందుకు సాగుతున్న మోడి లౌకిక వాదానికి తూట్లు పొడుస్తున్నారని మండిపడ్డారు. నరేంద్రమోడి దేశానికి మరో సారి ప్రధాని అయితే మతకుమ్ములాటలు జరుగుతాయని అన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేయడం ద్వారా దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుం దని, తద్వారా ప్రజలకు మంచిపాలన అందుతుందన్నారు. పేదల్ల పాటు కేసిఆర్ ప్రజలకు పిట్ట కథలు చెప్పి కాలం వెల్లదీశారని, ఆయన పాలనపై విసుకు చెందిన ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. వేల కోట్లు దోచుకుని దాచుకున్నారని, వాటి ద్వారా ఎన్నికల్లో గెలిచేందుకు చేసిన ప్రయత్నాలు విఫలం కావడంతో కేసిఆర్ ఇప్పుడు రోడ్లు పట్టుకుని తిరుగుతున్నాడని, మంత్రులకు కూడా అపాయింట్‌మెంట్ ఇవ్వని ఆయన ఇప్పుడు వీధుల్లో ఫొటోలు తిగేందుకు ఆసక్తి కనబరుస్తున్నారని యద్దేవా చేశారు. మోడి, కేసిఆర్ ఒక్కటే అని ఆ పార్టీలకు ఓట్లు వేయడం ద్వారా మన ముందు తరాల భవిష్యత్‌ను మనమే కాలరాసినట్లు అవుతుందని చెప్పారు. ర్యాలీ పాల్వంచ పట్టం మీదుగా నవభారత్ వరకు సాగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, టిజేఎస్ నాయకులతో పాటు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పోలింగ్ ఉ. 7 గం. నుండి సా.4 గం. వరకు

- జిల్లాలో 169 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు
- జిల్లా ఎన్నికల అధికారి డా.ప్రియాంక అలా

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** ఈ నెల 13న జరిగే లోక్ సభ ఎన్నికల్లో అన్ని పోలింగ్ బూతులు పరిధిలో ఉదయం 7 గం. నుండి సాయంత్రం 4 గం. వరకు మాత్రమే ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి డా.ప్రియాం క అలా అన్నారు. జిల్లాలో కొత్తగూడెం, ఇల్లెందు, పినపాక, భద్రాచలం, అశ్వారావుపేట నియోజకవర్గాల్లో 169 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు ఆమె తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆమె చెప్పారు. ఎన్నికల సిబ్బంది విధుల పట్ల అత్యంత శ్రద్ధతో పనిచేయాలని ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద విద్యుత్ సదుపాయంతో పాటు మంచినీటి సదుపాయాన్ని వేసవి దృష్ట్యా ఏర్పాటు చేయాలన్నారు. ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద క్రమ శిక్షణ పాటించి సిబ్బందికి సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి కోరారు.

# పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ : ఎస్పి




**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లాలోని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శనివారం సాయంత్రం 4 గం. నుండి సోమవారం సాయంత్రం 6 గం. వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎస్పి రోహిత్ రాజ్ తెలిపారు. జిలాల్లో బహిరంగ సభలు, ర్యాలు చేపట్టరాదని, పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాల చుట్టూ గుమికూడరాదని, పోలింగ్ కేంద్రం నుండి 100 మీటర్ల సరిహద్దును దాటి ఓటర్లు తప్ప ఎవ్వరూ లోనికి రాకూడదని చెప్పారు. నిబంధ్దనలకు విరుద్దంగా వ్యవహరిస్తే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓటర్లను ప్రలోబాలకు గురిచేసినట్లు తెలిస్తే వెంటనే సివిజిల్ యాప్ ద్వారా, 100 కిడైల్ చేయాలని చెప్పారు. ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకుని ఓటింగ్ శాతాన్ని పెంచాలన్నారు. ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం 12 అంతరాష్ట్ర, 04 అంతర్జిల్లా చెక్ పోస్టులు ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 971 పోలింగ్ కేంద్రాలు ఉన్నా యని, ఇందులో 146 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు చెప్పారు. ప్రశాంత వాతావరణంలో ఓటింగ్ జరిగేందుకు అన్ని రకాల కట్టుదిట్టమైన ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లాలో 660 కేసుల్లో 1082 మంది సమస్యాత్మక వ్యక్తులను బైండోవర్ చేసినట్లు చెప్పారు. జిల్లా అధికారులతో పాటు ఛత్తీస్‌గఢ్, ఏపి అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా జరిగేలా ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

# మావోయిస్టు మృతదేహాలకు పంచనామా పూర్తి



- పోలీడు పదార్థాలు, తుపాకులు స్వాధీనం



**ప్రజాపక్షం/భద్రాచలం :** ఛత్తీస్‌గఢ్‌లో శుక్రవారం చోటు చేసుకునన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన 12 మంది మావోయిస్టుల మృత దేహాలకు ఆ రాష్ట్ర పోలీసు అధికారులు పంచనామా పూర్తి చేశారు. వివరాల ప్రకారం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా గంగలూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పిడియా అటవీ ప్రాంతంలో పోలీసులకు మావోయిస్టులకు జరిగిన ఎదురు కాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతి చెందిన విషయం విధితమే. మావయిస్టులు పలానార్, ముత్వేడి పోలీస్ క్యాంపులపై దాడి చేసే ప్రయత్నం చేశారు. ఈ విషయం తెలుసుకున్న బలగాలు మావోయిస్టు దళాన్ని చుట్టుముట్టారు. ఈ సందర్భంగా ఇరు వర్గాల మధ్య గంటలకొలది ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఘటనలో 12 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఘటనా స్థలం నుండి బీజిఎల్ లాంచర్, 12 బోర్ తుపాకి, కంట్రీ మేడ్ రైఫిల్‌తో పాటు భారీ ఎత్తున పోలుడు పదార్ధాలు స్వాదీనం చేసుకున్నారు. ఇదిలా ఉండగా ఛత్తీస్‌ఘఢ్ అడవుల్లో శుక్రవారం వేర్వేరు చోట్ల 9 సార్లు ఎన్‌కౌంటర్‌లు చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది.

# రామయ్యను దర్శించుకున్న అధికారులు



**ప్రజాపక్షం/భద్రాచలం :** భద్రాచల శ్రీ సీతారామ చంద్ర స్వామివారిని ఐఆర్ఎస్ ప్రిన్సిపల్ ఇంజనీర్ కె రామకృష్ణ, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ అధికారిణి సువర్ణ శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి రామాలయం తరుపున ఘన స్వాగతం పలికారు. అనంతరం గర్భ గుడిలోని స్వామికి గోత్రనామాలతో పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలోని లక్ష్మీ తాయారమ్మ, శ్రీఅభయాంజనేయ స్వామివార్లకు పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వారిని ఆలయం తరుపున సత్కరించి షాలువా కప్పి, జ్ఞాపికను బహుకరించారు. వారి వెంట పలువురున్నారు.

# పాఠశాలల ప్రారంభం నాటికి వసతి సౌకర్యాలు పూర్తి చేయాలి



**ప్రజాపక్షం/భద్రాచలం :** వేసవి సెలవులు ముగిసి పాఠశాలలు ప్రారంభించే నాటికి గిరిజన విద్యాలయాల్లో వసతి సౌకర్యాలు పూర్తి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం పినపాక మండలంలోని ఎల్సిరెడ్డిపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలను ఆయన పరిశీలించారు. తరగతి గదులు శుభ్ర ంచేయకుండా ఉండటంతో పిఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. తరగతి గదులతో పాటు ఆవరణలో అన్ని రకాల మరమ్మత్తులు పూర్తిచేయాలని ఆదేశించారు. విద్యార్థులు క్రింద నిద్రంచకుండా బెడ్స్ పైనే పండుకునేలా ఏర్పాట్లు చేయాలన్నారు. మరుగుదుదొడ్లు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ఇంటిని మరిపించే విధంగా అన్ని రకాల వసతి సౌకర్యాలు ఉండాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. అనంతరం పాఠశాల్లోని వంటగదులు, డబుల్ కాట్ మంచాలు, తదిర పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ అశోక్, హెచ్‌ఎం సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు



**ప్రజాపక్షం/భద్రాచలం :** గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. శనివారం ఐటిడిఏ పిఎంఆర్‌సి భవనంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 73 ఆశ్రమ పాఠశాలలు, 21 వసతి గృహాలకు సరఫరా చేసే 4 వేల సీలింగ్ ఫ్యాన్లు, 4 వేల ట్యూబ్ లైట్లు, ఇతర వస్తువులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభించే నాటికి మరమ్మత్తులు పూర్తి చేయాలని, స్నానపు గదులు, మరుగుదొడ్ల పనులు జరుగుతున్నాయని, విద్యుత్ మరమ్మత్తుల పనులతో పాటు ప్రతి పని పూర్తి కావాలని చెప్పారు. ప్రతీ విషయంలో హెచ్‌ఎంలు, వార్డెన్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్ రాజ్, డిడి మణెమ్మ, ఏసిఎంఓ రమణయ్య, డిఇ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలి



**ప్రజాపక్షం/గుండాల :** జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో ఇండియాకూటమి అభ్యర్థులను గెలిపించాలని, మతోన్మోద బిజెపి దాని మిత్ర పక్షాల అభ్యర్థులను ఓడించాలని కోరుతూ శనివారం సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథాపార్టీ ఆధ్వర్యంలో ఇంటిటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఈసం శంకర్, కొమరంశాంతయ్య, అజెయ్ లు మాట్లాడుతూ దేశంలో బిజెపి ఆర్‌ఎస్‌ఎస్ లు మెజారిటి హిందుమతోన్మోదంతో సమీకరణ చేస్తున్నదని ఆరోపించారు. తెలంగాణలో జరగబోతున్న ఎన్నికల్లో బిజెపిని టార్గెట్ చేసుకొని ప్రజాస్వామిక , లౌకిక శక్తులు దానిని ఓడించాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పాయం వెంకన్న, జగన్, సతీష్, మంగయ్య, పాపయ్య, ఆల్యా, కిశిందర్, కుమార్, మోహన్, తెల్లం రాజు తదితరులు పాల్గొన్నారు.

# వారాంతపు సంతలో వినూత్న ప్రచారం

**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** ఖమ్మం పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ శనివారం మండల పరిధిలోని పిండిప్రోలు లో రామ సహాయం మాధవి రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు నీరుడు లాజరస్ ఆధ్వర్యంలో తన సొంత ఖర్చులతో తయారు చేయించిన రెండువేల ప్లాస్టిక్ రైత చేతి సంచులను వారాంతపు సంతలో ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గుర్తు అయిన బ్యాలెట్ పేపర్ లో మూడవ నెంబర్ చేతి గుర్తుపై అత్యధికంగా ఓట్లు వేసి గెలిపించాలని, కూరగాయలు కొనుగోలు కోసం సంతకు వచ్చిన ప్రజలకు పంపిణీ చేసి వినూత్నంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు నీరుడు లాజరస్, కాంగ్రెస్ నాయకులు షేక్ నిజాం, చామకూరి శ్రీనివాస్, రామన బోయిన వెంకటేశ్వర్లు, పూజ కిషోర్, గోపోజి రఘు, మెట్టు రవి, దామల్ల సామేలు ధరావత్, వీరన్న, ధరావత్ నాణ్య గుగులోత్ తావూరియా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్‌ను గెలిపించండి




**-బిజెపి విధానాలు దేశానికి ప్రమాదకరం**
**-దేశ సమగ్రత కోసమే కాంగ్రెస్‌కు మద్ధతు**
**-మీడియా సమావేశంలో సిపిఐ నేత బాగం**

**ప్రజాపక్షం/ బోనకల్ :** రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు విజ్ఞప్తి చేశారు. బిజెపి విధానాలు దేశానికి అత్యంత ప్రమాదకరమని మరో మారు బిజెపి గెలిస్తే పేదలు, సామాన్యులు బతికే పరిస్థితి లేదని ఆయన తెలిపారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హేమంతరావు మాట్లాడుతూ లౌకిక వాద పరిరక్షణ కొరకు దేశ వ్యాప్తంగా వామపక్షాలు కాంగ్రెస్ పార్టీకి మద్ధతుగా ఇండియా కూటమిలో పని చేస్తున్నాయన్నారు. పదేళ్ల బిజెపి పాలనలో దేశంలోని అధికార వ్యవస్థలు బిజెపి అనుకూల రాజకీయ వ్యవస్థలుగా మారిపోయాయని హేమంతరావు తెలిపారు. కోటాను కోట్ల ప్రజా సంపద మోడీ అనుచరులైన అంబానీ, అదానీ లతో పాటు కార్పొరేట్ శక్తుల వైపు వెళ్తుంటే పేదలకు మాత్రం అక్షింతలు, అప్పులు మిగులుతున్నాయని తెలిపారు. మతం పేర, కులం పేర సమాజంలో విభజన రేఖ తీసుకు వచ్చి విద్వేషాలు రెచ్చగొట్టి తాను చేసిన తప్పిదాలను, అప్పులను మరిపించాలని బిజెపి ప్రయత్నిస్తుందన్నారు. బిజెపిని నమ్మి ఓటు వేస్తే ఇవే చివరి ఎన్నికలని హేమంతరావు స్పష్టం చేశారు. బిజెపికి బిఆర్ఎస్ పిల్ల పార్టీ అని ఈ రెండింటిలో దేనికి ఓటేసినా ఒకటేనని ఆయన తెలిపారు. బిజెపి 400 సీట్లు అడగడం వెనక అతి పెద్ద కుట్ర దాగి ఉందని 400 సీట్లు వస్తే ఎవరి మద్దతు ఉన్నా లేకున్నా రాజ్యాంగాన్ని మార్చివేయవచ్చునని, రిజర్వేషన్లను రద్దు చేయవచ్చునని బిజెపి భావిస్తుందన్నారు. అందుకే బిజెపి దానికి మద్దతుగా నిలిచే బిఆర్ఎస్‌ను ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. మీడియా సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు తూము రోషన్‌కుమార్, మండల నాయకులు ఆకెన పవన్, పారుపల్లి నర్సింహారావు, జక్కుల రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లతో పోలీసులు మర్యాదగా ప్రవర్తించాలి



**- ఖమ్మం జిల్లా అడిషనల్ డీసీపీ ప్రసాద్‌రావు**

**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** మే13న జరగనున్న లోక్‌సభ ఎన్నికల బందోబస్తును పోలీసులు సమర్ధవంతంగా నిర్వహించడంతో పాటు ఓటర్లతో మర్యాదగా ప్రవర్తించాలని, ఖమ్మం జిల్లా అడిషనల్ డీసీపీ ప్రసాద్‌రావు సూచించారు. శనివారం ఖమ్మం రూరల్ మండలంలోని టీసీవీరెడ్డి ఫంక్షన్‌హాల్‌లో పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ ఆదేశాల మేరకు అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఉదయం ఏడు నుంచి సాయంత్రం ఆరుగంటల వరకు జరిగే పోలింగ్ ప్రక్రియలో పోలింగ్ కేంద్రాల దగ్గర, పరిసర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం జరగకుండా చూడాలన్నారు. ఓటు వేయడానికి వచ్చిన వారు క్యూలైన్‌లో ఉండేవిధంగా చూడాలన్నారు. భద్రత కల్పించడం, శాంతిభద్రతలను పరిరక్షించడం తప్ప పోలింగ్ కేంద్రంలో ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఇతర అంశాల్లో ప్రమేయం ఉడరాదన్నారు. ప్రతిఒక్కరూ వారికి కేటాయించిన డ్యూటీ పాయింట్,పోలింగ్ కేంద్రాన్ని విడిచి వెళ్లరాదన్నారు.ఓటు వేయడానికి వచ్చిన ఓటర్లతో మర్యాదగా ప్రవర్తించాలని, బూత్‌లో ఉన్న ప్రొసిడింగ్ అధికారి సూచన మేరకు బందోబస్తు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైని ఎపీఎస్ మౌనిక, ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి, సిఐ రాజిరెడ్డి, ఎస్ఐ రామారావు ఇతర పోలీస్ స్టేషన్ల సిఐలు,ఎస్ఐలు, ఏఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# సిపిఎంకు తంబళ్ల రాజీనామా.. కాంగ్రెస్‌లో చేరిక



**ప్రజాపక్షం/భద్రాచలం :** సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు, కేవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు తంబళ్ల కృష్ణార్జున రావు శనివారం సిపిఎం పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీలో 1998 నుండి పనిచేస్తున్న తనను పార్టీకి చెందిన కొందరు వ్యక్తులు మానసికంగా ఇబ్బందులకు గురిచేయడం వల్లే తాను పార్టీ మారే నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. శాఖా కార్యదర్శిగా, డివైఎఫ్ఐ డివిజన్ సహాయ కార్యదర్శిగా, కేవిపిఎస్ పట్టణ కార్యదర్శిగా, జిల్లా కమిటీ సభ్యునిగా పనిచేసినట్లు తాను చెప్పారు. సుమారు 34 ఏళ్ల పాటు పార్టీలోనే కొనసాగిన తనకు సముచిత గౌరవం దక్కకపోగా సిద్ధాంతాల పరంగా ముందుకు సాగుతున్నప్పటికీ కావాలనే కొందరు తనను మానసికంగా ఇబ్బందులకు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం దక్కడం లేదన్నారు. పార్టీ ప్రయోజనాలకంటే సొంత ప్రయోజనాలకు పెద్దపీట వేస్తున్నారని చెప్పారు. కొందరు పోకడలు నచ్చక, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమానికి ఆకర్షితున్నై కాంగ్రెస్ లో చేరుతున్నట్లు చెప్పారు.

**కాంగ్రెస్‌లో చేరిక...**

సిపిఎం పార్టీకి చేదిన కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులు భీమవరపు వెంకటరెడ్డి, చేగొండి శ్రీనివాస్‌తో పాటు తంబళ్ల కృష్ణార్జున రావు చేరారు. ఈమేరకు ఎంఎల్‌ఏ డా. తెల్లం వెంకట్రావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొదెం వీరయ్య వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోనికి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితు లై పార్టీలో చేరుతున్నట్లు వారు చెప్పారు.

## జారే ఎన్నికల ప్రచారం



**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** మండలంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. శనివారం మొద్దులవాడ, దిబ్బగూడెం,నందిపాడు, గుమ్మడివల్లి, అనంతారం పంచాయతీల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, సిపిఐ, సిపిఎం మండల నాయకులు గన్నిన రామకృష్ణ, బి.చిరంజీవి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధికూలీల పనిప్రదేశంలో ప్రచారం



**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** సిపిఐ, సిపిఎం పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ముత్తగూడెం గ్రామంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఉపాధికూలీల పనిప్రదేశం వద్ద శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ గౌస్‌పాషా కూలీలకు అల్పాహారం, మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మే13న జరగనున్న ఎన్నికల పోలింగ్‌లో చేతి గుర్తుపై ఓటు వేసి రంఘురాంరెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. బ్యాలెట్‌లోని మూడవ నెంబర్‌లో అభ్యర్థి ఫోటోతో పాటు చేతి గుర్తు ఉంటుందని, డమ్మీ బ్యాలెట్ ద్వారా కూలీలకు అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బూర నాగేశ్వరరావు, దొంతగాని రాజాగౌడ్, నాతి ఉపేందర్, నాగేల్లి అశోక్, బోడపట్ల సాయి, వీరారెడ్డి, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక రైళ్లు ఖమ్మంలో ఆపాలని వినతి



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఎన్నికల సందర్బంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక రైళ్లు ఖమ్మం రైల్వేస్టేషన్‌లో ఆపాలని చింతగుర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ తమ్మిని నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం రైల్వేస్టేషన్ జనరల్ మేనేజర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈనెల 13న ఎన్నికల సందర్బంగా ఓట్లు వేసేందుకు బెంగళూరు, హైదరాబాద్, ఖాజీపేట, విజయవాడ ఇతర ప్రాంతాల నుంచి ఖమ్మంజిల్లాకు ఓటర్లు వస్తున్నారన్నారు. వారికి ఇబ్బందులు కలుగకుండా స్పెషల్ రైళ్లు, ఇతర రైళ్లకు సంబంధించి ఖమ్మం రైల్వేస్టేషన్‌లో ఆపేవిధంగా తగు చర్యలు తీసుకోవాలని తమ్మిని నాగేశ్వరరావు జిఎంను కోరారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల వెంకట రామారావు, భూక్యా వెంకన్న, ఆలస్యం శ్రీనివాసరావు, చాగంటి సైదులు పాల్గొన్నారు.

# చర్చి నిర్మాణానికి ఆర్థికసాయం



**ప్రజాపక్షం/ తల్లాడ :** మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పునీత చిన్నతేరెజమ్మ దేవాలయం నిర్మాణానికి ఎక్కిరాల ప్రసాదు, వెంకట నర్సమ్మ ఇన్ఫ్రా కంపెనీ అధినేత ఎక్కిరాల బజార్ రూ.2,00,116 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా విశ్వాసతకు, నా కృప అతనికి తోడై యుండును. నామమును బట్టి అతని కొమ్ము హెచ్చించబడును అని బైబిల్‌లో ప్రభు చెప్పిన మాట తన నిజ జీవితంలో జరిగిందని, నిషేదించబడిన ఒక రాయి మూలకు తలరాయి అయినట్లు తన జీవితాన్ని మార్చిన ఘనత ఆయనకే చెల్లునని అన్నారు. తాను పుట్టిన గ్రామంలో తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వారి పేరు మీద నూతన చర్చి నిర్మాణంలో తాను కూడా భాగస్వామిని అవటం ఎంతో ఆనందాయక విషయమని అన్నారు. ఈ సందర్భంగా బిషప్ ఆఫ్ ఖమ్మం డిడి సగలి ప్రకాశ్, చర్చి ప్రొవిన్సియల్ సుపిరియర్ హైద్రాబాద్‌కు చెందిన పనల జోజప్ప, చర్చి విచారణ గురువు సిహెచ్.కిరణ్‌కుమార్, గ్రామ పెద్దలు అందరూ కలిసి ఎక్కిరాల బజార్‌ను ఘనంగా సన్మానించారు.

# కాంగ్రెస్‌లో పలువురి చేరిక



**ప్రజాపక్షం/వైరా:** వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో స్టేజిపినపాక గ్రామానికి చెందిన రిటైర్డ్ పశువైద్యాధికారి తన్నీరు నాగేశ్వరరావు, ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. తన్నీరు నాగేశ్వరరావుకు పార్టీ కండువ కప్పి ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, జిల్లా పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, శ్రీరామినేని విజయభాస్కర్, పఠాన్ జాని తదితరులు పాల్గొన్నారు.

# రఘురాంరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



**ప్రజాపక్షం/ తల్లాడ :** కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. శనివారం రఘురాంరెడ్డి విజయాన్ని కాంకిస్తూ వెంగన్నపేటలో విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈస ందర్భంగా గ్రామశాఖ అధ్యక్షులు దీవెల రామకృష్ణ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ హస్తం గుర్తుపై ఓటు వేసి రఘురాంరెడ్డిని గెలిపించాలని ఓట్లను అభ్యర్ధించారు. ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన గ్యారంటీ పథకాలను, అమలు చేసిన పథకాలను వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్నికల అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ ఉపాధ్యక్షులు దొడ్డా నర్సింహారావు, కార్యదర్శి అనుమోలు వెంకటేశ్వరరావు, తొండపు అప్పారావు, భద్రయ్య, అనుమోలు శ్రీనివాసరావు, రామారావు, శ్రీను, తెనాలి రాము, ఆనందరావు, ఎక్కిరాల శ్రీను ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వమే రైతులకు అండ



**ప్రజాపక్షం/వైరా:** రైతులకు ఎప్పుడు అండగా ఉండి రైతు సంక్షేమాన్ని కోరుకునేది కాంగ్రెస్ ప్రభుత్వం అని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ అన్నారు. శనివారం వైరాలో రైతు సంఘం నాయకులతో కలిసి ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో సిపిఐ, సిపిఎం పార్టీలు బలపరిచిన ఖమ్మం కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి రామసాయం రఘురాంరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లమల వెంకటేశ్వరరావు, దొండపాటి రమేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, కిసాన్‌ఖేత్ కాంగ్రెస్ నాయకులు శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో 40 కుటుంబాలు చేరిక



## పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి పొంగులేటి

ప్రజాపక్షం/ఏన్కూరు: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బిఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మండల బిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు, గార్లవొడ్డు దేవస్థానం డవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ భూక్యా చందులాల్‌నాయక్ ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కోనాయిపాలెం, జన్నారం ఎస్టీ కాలనీలకు చెందిన మాజీ ఎంపిటిసిలు, సర్పంచ్‌లు సుమారు 40 కుటుంబాలు చేరాయి. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మాజీ జెడ్పిటిసిలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఉన్నారు. వీరిలో మాజీ జెడ్పిటిసి భూక్యా సాజి, మాజీ సర్పంచ్ దూద్యా నాయక్, ఎంపిటిసి మహేష్‌కుమార్, చింతల నర్సింహారావు, హరిసింగ్ తదితరులు ఉన్నారు.

# మతతత్వ శక్తులను ఓడిద్దాం




## -లౌకిక, ప్రజాస్వామిక శక్తులను కాపాడుకుందాం -సిసిఏ పిలుపు

ప్రజాపక్షం/ ఖమ్మం : భారత రాజ్యాంగం పరిరక్షించబడాలంటే మతతత్వ శక్తులను ఓడించాలని ప్రత్యామ్నాయ పౌర సమూహం ప్రతినిధులు పిలుపునిచ్చారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ నియంతృత్వ మతతత్వ శక్తులు దేశానికి అత్యంత ప్రమాదకరమని దేశంలో ప్రజాస్వామ్యం బతికి బట్టకట్టాలంటే ప్రజాస్వామ్యం మనుగడ సాగించాలంటే లౌకిక శక్తులను గెలిపించాలన్నారు. పదేళ్లలో బిజెపి రూ. 105 లక్షల కోట్ల అప్పు చేసి యావత్ ప్రజానీకాన్ని రుణగ్రస్తులుగా మార్చివేసిందన్నారు. ఇండియా కూటమి అభ్యర్థులకు ఓట్లు వేయడమే ప్రస్తుత పరిస్థితుల్లో సరైన మార్గమని ఓటర్లకు సూచించారు. కుల, మతాల పేర జరుగుతున్న విభజన అశాంతికి దారితీస్తుందన్న వాస్తవాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. మీడియా సమావేశంలో ప్రత్యామ్నాయ పౌర సమూహం ప్రతినిధులు డాక్టర్ గోపినాథ్, డాక్టర్ వై. రవీంద్రనాథ్, స్వర్ణ భాస్కర్, మనోహర్‌రాజు, చిర్రా రవి, దేవిరెడ్డి విజయ్, బందారు రమేష్ లు పాల్గొన్నారు.

# ఎన్నికల బందోబస్తు సమర్థవంతంగా నిర్వర్తించాలి



## అడిషనల్ డిసిపి ప్రసాదరావు

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : లోక్‌సభ ఎన్నికల బందోబస్తును సమర్థవంతంగా నిర్వర్తించి విజయవంతంగా పూర్తి చేయాలని అడిషనల్ డిసిపి ప్రసాదరావు తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు లోక్‌సభ ఎన్నికల బందోబస్తుకు వెళ్తున్న పోలీస్ సిబ్బందికి ఎన్నికలలో విధి విధానాలపై ఖమ్మం నగరంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో, ఖమ్మం రూరల్ డివిజన్ పరిధిలోని టివిసి రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో అడిషనల్ డిసిపి ప్రసాదరావు మాట్లాడుతూ ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు జరిగే పోలింగ్ ప్రక్రియలో పోలింగ్ కేంద్రాల వద్ద, పరిసర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం జరగకుండా చూడాలన్నారు. ఓటు వేయడానికి వచ్చిన వారు క్యూలైన్‌లో ఉండేవిధంగా చూడాలన్నారు. భద్రత కల్పించడం, శాంతిభద్రతలను పరిరక్షించడం తప్ప పోలింగ్ కేంద్రంలో ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఇతర అంశాలలో ప్రమేయం ఉండ రాదన్నారు. ప్రతి ఒక్కరు వారికి కేటాయించిన డ్యూటీ పాయింట్ పోలింగ్ కేంద్రాన్ని విడిచి వెళ్ల రాదన్నారు. ఓటర్ల నుంచి ఫోన్లు, పర్సులు ఎలాంటి వస్తువులను డ్యూటీలో ఉన్న సిబ్బంది తీసుకోరాదని అదేవిధంగా పోలింగ్ బూత్‌లలోకి ఎలాంటి వస్తువులను అనుమతించ రాదన్నారు. ఏ పార్టీకి కాని, ఏ అభ్యర్థి అవకాశాలను మెరుగుపర్చడంలో సహాపడే పద్ధతిలో ప్రవర్తించరాదన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం దగ్గర సరైన రక్షణ వ్యవస్థ ఉండాలని, ఓటింగ్ కోసం జరిగే క్యూని ఖచ్చితంగా నియంత్రించాలన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం నగర ఏసిపి రమణమూర్తి, ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి, ట్రైనీ ఏఎస్‌పి మౌనిక, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు, సిఐలు బాలకృష్ణ, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా కూటమిని గెలిపించండి



ప్రజాపక్షం/కారేపల్లి: దేశానికి 18వ పార్లమెంటు ఎన్నికలు జరుగుతున్న వేళ ఈ ఎన్నికల్లో ఫాసిస్ట్ బిజెపి ఆర్‌ఎస్‌ఎస్ ఎన్డీ శక్తులను ఓడించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా సంయుక్త మండల సహాయ కార్యదర్శి ఎస్‌వి.రాకేష్, డివిజన్ నాయకులు గుగులోతు తేజ, పుల్లకాని సత్తిరెడ్డి పిలుపునిచ్చారు. ఓటర్ చైతన్య కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక పేరేపల్లి ఉపాధి పని అడ్డకాడికి వెళ్లి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా పాలిస్తున్న నరేంద్రమోడీ బిజెపి ప్రభుత్వం తాను ఇచ్చిన వాగ్దానం తుంగలోతొక్కిందని ఆయన అన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఉపాధి కల్పన విదేశాల నుంచి రూ.75లక్షల కోట్ల నల్లధనం రప్పించి ప్రతిఒక్కరూ బ్యాంకులో రూ.15లక్షలు వేస్తానని చెప్పి ప్రచారం చేసిందన్నారు. ఆచరణలో అమలు చేయలేదని ఆయన విమర్శించారు. పెరుగుతున్న ధరలను నియంత్రించడంలో ప్రతి కుటుంబానికి పక్కా ఇళ్ళు విద్యా వైద్యం లాంటి హామీలు అమలు చేయలేదని ఆయన అన్నారు. మైనార్టీలను భయభ్రాంతులకు గురిచేసే విధంగా పరిపాలన కొనసాగించాలని ఏంతినాలో ఏ బట్ట కట్టాలో ఎవరితో ఉండాలో కూడా నరేంద్రమోడీ ప్రభుత్వమే శాసిస్తుందని ఆయన అన్నారు. ఈ ఎన్నికల్లో ఫాసిస్ట్ బిజెపి ఆర్ ఎస్ఎస్ ఎన్డీ శక్తులను ఓడించి ఇండియా కూటమి గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

# లోక్‌సభ ఎన్నికల బందోబస్తును సమర్థవంతంగా నిర్వహించాలి : ఎఎస్పీ





ప్రజాపక్షం/ మధిర : మే 13న జరుగనున్న లోక్‌సభ ఎన్నికల బందోబస్తును సమర్థవంతంగా నిర్వహించి ఎన్నికల నిర్వహణను విజయవంతం చేయాలని ఖమ్మం ఎఎస్పీ అవినాష్‌కుమార్ సూచించారు. శనివారం మధిరలోని రెడ్డిగార్డెన్ నందు బందోబస్తుకు సిద్ధమై వెళ్తున్న పోలీస్ సిబ్బందికి, అధికారులకు ఎన్నికల విధివిధానాలపై బ్రీఫింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎఎస్పీ మాట్లాడుతూ ఉదయం 7గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు జరిగే పోలింగ్ ప్రక్రియలో పోలింగ్ కేంద్రాల దగ్గర, పరిసర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం జరుగకుండా చూడాలన్నారు. ఓటు వేయడానికి వచ్చిన వారు క్యూలైన్లలో ఉండే విధంగా చూడాలని అన్నారు. ఓటు వేయడానికి వచ్చిన ఓటర్లతో మర్యాదగా ప్రవర్తించాలని, బూత్‌ల్లో ఉన్న ప్రొసిడింగ్ అధికారి సూచన మేరకు బందోబస్తు కల్పించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఇటువంటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులను కల్పించాలన్నారు. ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు మధు, శ్రీధర్, అంజన్‌రావు, ఆర్ఐ నాగులమీరా, ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జక్కంపూడి కృష్ణమూర్తిని పరామర్శించిన మంత్రి తుమ్మల



ప్రజాపక్షం/ తల్లాడ : తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తిని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరామర్శించారు. శనివారం బిల్లుపాడు లోని స్వగృహంలో ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని మంత్రి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంపి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి గెలుపు కోసం ప్రతిఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని అక్కడికి వచ్చిన కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో దుండేటి వీరారెడ్డి, దిరిశాల నర్సింహారావు, మండల అధ్యక్షులు కాపా సుధాకర్, దీవెల కృష్ణయ్య, ఎంపిటిసి దగ్గుల రఘువతిరెడ్డి, దీవెల బాబు, దిరిశాల సత్యనారాయణ సామినేని రామ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ భారీ మోటార్ సైకిల్ ర్యాలీ



ప్రజాపక్షం/కూసుమంచి : ఈ నెల13 జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో 400 స్థానాలు గెలుపు ఖాయమని, మూడవ సారి ప్రధానిగా నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ఎన్డిఏ ప్రభుత్వం ఏర్పడుతుందని బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు బి.మల్లారెడ్డి అన్నారు. శనివారం పాలేరు గ్రామంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్‌ఎస్ అగ్రనేత సీఎం కేసీఆర్,తన కుటుంబం కలిసి ఈ రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించి రాష్ట్ర సంపదన దొచుకున్నారని ఆరోపించారు. ఆయన పాలన అంతా అవినీతి మాయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిందని, ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయలేక ఆగష్టు 15 తేదీ వరకు అమలు చేస్తానని కాలయాపన చేస్తూ పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ది పొందాలని చూస్తున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డిని నమ్మరని ఎద్దేవా చేశారు. ఖమ్మంలో నామ నాగేశ్వర్ రావు, రామ సహాయం రఘురామి రెడ్డి ఓటమి ఖాయమని జోష్యం చెప్పారు. ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోదరావు కమలం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విన్నవించారు. అనంతరం వందలాది మోటార్ సైకిల్ ర్యాలీతో భారీ ప్రదర్శనగా బయలుదేరి జుజ్జుల్ రావు పేట, గట్టు సింగారం, పెరికసింగారం,రాజుపేట, ఈశ్వరమాదారం,మంగళితండా, నాయకన్ గూడెం గ్రామాల మీదుగా కూసుమంచి మండల కేంద్రం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో వివిధ కూడలిలో పలువురు నేతలు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు బెల్లం మురళి,దాసరి వెంకటేశ్వర్లు, రవి,తెలుగుదేశం పార్టీ మండల నాయకులు మండపల్లి కోటేశ్వర్ రావు,పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.